RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి117 పేజీలు 04 శనివారం11అక్టోబర్2025

# అభివృద్ధికి ఏడాదికి రూ.10 వేల కోట్లు...

మన సాక్షి గొంతుక డెస్క్ మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రతి ఏడాది బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లు కేటాయిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.హైదరాబాద్ హైటెక్స్‌లో 15వ నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోను డిప్యూటీ సీఎం భట్టి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రతి సంవత్సరం పట్టణ అభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. సీవరేజ్ ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.13,000 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు.






## త్వరలో దేశవ్యాప్తంగా ‘సర్’

మన సాక్షి గొంతుక డెస్క్ వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఈసీ అధికారులు తెలిపారు. స్థానిక ఎన్నికలు, ఎన్నికలు జరగనున్న, జరుగుతున్న రాష్ట్రాల్లో స్పెషల్ డ్రైవ్ ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలతో బిజీగా ఉందని.. దాంతో సర్‌పై దృష్టి పెట్టలేమని ఈసీ చెబుతున్నది



## గెలిచి మోడీకి గిఫ్ట్ ఇవ్వాలి

మన సాక్షి గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్‌లో బీజేపీదే గెలుపు.. నియోజక ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని బీజేపీ స్టేట్ చీఫ్ రామ్‌చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇవ్వాలని పిలుపునిచ్చారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయన్నారు.

## అంజన్ యాదవ్ తో చర్చలు

మన సాక్షి గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక టికెట్ ఇవ్వకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ చివరికి పార్టీ నిర్ణయానికి తలొగ్గారు.కాంగ్రెస్ టికెట్ లభించకపోవడంతో అలిగిన అంజన్‌ను ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి కలిసి బుజ్జగించారు.



మన సాక్షి
గొంతుక
శనివారం11అక్టోబర్2025

## ఆరవసారి మహా పాదయాత్రకు
# రమేష్ కన్నా గురు స్వామి



మన సాక్షి గొంతుక న్యూస్: రామకృష్ణాపూర్ 18 సార్లు మహా పాదయాత్ర సంకల్పంతో మాల వేసుకున్న మొదటి సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం పాదయాత్రగా బయలుదేరుతున్నటువంటి చంద్రగిరి రమేష్ కన్నా గురు స్వామి ఆరవసారి శ్రీ విజయ గణపతి దేవాలయం రామకృష్ణాపూర్ నందు మాల ధరించి కరీంనగర్ నాగరాజు గురు స్వామి ఆధ్వర్యంలో సుమారు 150 మంది స్వాములు ఈనెల 12వ తేదీ ఆదివారం మహాపాదయాత్రగా బయలుదేరి నవంబర్ నెల 26వ తేదీన సన్నిధానం చేరుకొని స్వామివారి అభిషేకంలో పాల్గొని యాత్రను ముగించనున్నారు. సందర్భంగా కృష్ణమూర్తి గురుస్వామి మాట్లాడుతూ మహాసంకల్పంతో మహాపాదయాత్రకు బయలుదేరుతున్న కన్నా గురుస్వామికి ఆ హరిహరసుడు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు వెను వెంటనే ఉంటూ పాదయాత్ర విజయవంతం చేసుకుని తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య గురుస్వామి,కాసర్ల కుమారస్వామి,శ్రీధర్ రెడ్డి,కనుకుంట్ల వెంకన్న,కనుకుంట్ల శ్రీనివాస్,లంక రామస్వామి,వేముల హరిప్రసాద్,నరెడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి భారీగా చేరికలు
## కాంగ్రెస్ పార్టీలో నూతన శక్తి ప్రవాహం





మన సాక్షి గొంతుక గోదావరిఖనిపెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ చేపట్టిన కార్యక్రమాలపై ఆకర్షితమై, పలువురు బీఆర్ఎస్ (తెరాస) నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పాలకుర్తి మండలం, ఈసాల తక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన విస్తృతమైన చేరికల కార్యక్రమంలో సుమారు 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందికాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖులుఎర్రం స్వామి మాజీ వైస్ ఎంపీపీలక్ష్మీ , మాజీ ఎంపీటీసీ, ఎర్రం స్వామి సతీమణికాడారీ చంద్రయ్య , కాపు సంఘం అధ్యక్షుడుఅమరగోని లింగయ్య యాదవ్ సంఘం అధ్యక్షుడుఅంజయ్య గారు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిఖార్సైన మార్గదర్శిగా నిలుస్తోంది. ప్రజలు అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేస్తున్నారు. ఇది నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది"అనితెలిపారుమనాలి ఠాకూర్ , మక్కన్ సింగ్ సేవా సమితి అధ్యక్షులుగడ్డం తిరుపతి మార్కెట్ కమిటీ చైర్మన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు తదితరులు ఉన్నారుముక్కెర శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడుతదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుఈ చేరికలతో రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి. సీనియర్.కల్వ లింగస్వామి మహంకాళి స్వామి.తదితరులు ఉన్నారు




## ఐక్యరాజ్యసమితి వేదికపై భారత్ తరపున గళమెత్తిన
# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

మన సాక్షి గొంతుక గోదావరిఖనిన్యూయార్క్, అక్టోబర్ 2025:ప్రపంచ దేశాలన్నీ కలిసి అభివృద్ధి చెందాలన్నదే భారతదేశం ఆశయం అని పెద్దపల్లి ఎంపీ . గడ్డం వంశీ కృష్ణ అన్నారు. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి (యు ఎన్) రెండో కమిటీలోని మ్యాక్రో ఎకనామిక్ పాలసీ ప్రశ్నలు మరియు ఫైనాన్సింగ్ ఫర్ డెవలప్‌మెంట్ పై సాధారణ చర్చలో ఆయన భారతదేశం తరపున ప్రసంగించారు.ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ "ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం సంక్షోభ దశలో ఉంది. వృద్ధి మందగించింది. ఇలాంటి సమయంలో ప్రపంచ వాణిజ్యం సమ్మిళిత వృద్ధికి ఇంజిన్‌లా పనిచేయాలి. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర వాణిజ్య వ్యవస్థకే భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుంది" అని పేర్కొన్నారు.అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు అవసరమని, అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుక ప్రపంచ వేదికలపై వినిపించాలన్నది భారతదేశం అభిప్రాయం అని తెలిపారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ టి ఓ) ఆధ్వర్యంలో ఉన్న అంతర్జాతీయ వ్యాపార నియమాలకు దేశాలన్నీ కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు.అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం గ్లోబల్ వ్యాల్యూ చైన్‌లో పెరగాలి, అప్పుల పారదర్శకత మరియు సమర్థవంతమైన నిర్వహణ అత్యవసరం అని ఎంపీ పేర్కొన్నారు."సమ్మిళిత అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులను వేగంగా సమీకరించాలి. అన్ని దేశాలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే స్థిరమైన ప్రపంచ అభివృద్ధి సాధ్యం" అని వంశీ కృష్ణ పిలుపునిచ్చారు.



## పారుపల్లి విమల చిత్రపటానికి నివాళులర్పించిన
# మల్లు నందిని విక్రమార్క

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ మాతృమూర్తి పారుపల్లి విమల ఇటీవలే దివంగతులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పారుపల్లి విజయ్ నివాస గృహానికి వెళ్లి పారుపల్లి విమల చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొని నివాళు లర్పించారు.



# ఊటుకూరి రత్నాకర్ దంపతులను
# ఆశీర్వదించిన మంద కృష్ణ మాదిగ

మన సాక్షి గుంతక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం శకునివీడు గ్రామానికి చెందిన లాయర్ మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎమ్మెస్ ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ వివాహం ఇటీవల కాలంలో జరిగినది.ఈ వివాహానికి మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా రావాల్సి ఉంది కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల రాలేకపోయారు.గురువారం నాడుఎర్రుపాలెం మండలం శకునవీడు గ్రామానికి ప్రత్యేకంగా వచ్చి ఊటుకూరి రత్నాకర్ రమ్య దంపతులను ఆశీర్వదించారు. అనంతరం శకునవీడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్ ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. అనంతరం తిరిగి హైదరాబాద్ పైనమయ్యారు.



## అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ (బసంత్ నగర్) క్యాంటీన్‌ను
# సందర్శించి ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక గోదావరిఖనిబసంత్ నగర్.అక్కడి కార్మికులతో సమావేశమయ్యారు. కార్మికుల క్షేమం, వేతనాలు, సదుపాయాలపై వివరాలు తెలుసుకొని సమస్యలను ఆప్యాయంగా విన్నారు.అనంతరం కార్మికులతో కలిసి చాయ్ తాగి ముచ్చటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , కార్మికులు పరిశ్రమల అభివృద్ధికి ముఖ్య స్తంభాలుగా ఉన్నారని, వారి శ్రమకు తగిన గౌరవం కలగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.రామగుండం పరిశ్రమల అభివృద్ధితోపాటు కార్మికుల సంక్షేమం కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉందని, ఇందుకోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.



## కూలీల సమస్యలు తెలుసుకున్న మనాలి ఠాకూర్
# పరిష్కారం కోసం ఎమ్మెల్యే నివేదిక

మన సాక్షి గొంతుక గోదావరిఖనిఅంతర్గాం మండలం.కూలీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం %-% మనాలి ఠాకూర్మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ అంతర్గాం మండలంలోని ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలను సందర్శించి వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూలీలతో సాన్నిహిత్యంగా మాట్లాడుతూ, జీవన పరిస్థితులు, పనితీరు, ఎదుర్కొంటున్న సమస్యలు మరియు అభ్యర్థనలు గురించి సమగ్రంగా తెలుసుకున్నారు.మనాలి ఠాకూర్ కూలీల కృషి పట్ల ప్రశంసలు వ్యక్తం చేస్తూ, వారికి తగిన సౌకర్యాలు మరియు మెరుగైన పని వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నివేదిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు ఎలా నెరవేరుతున్నాయో వివరించారు. ప్రతి కూలీ జీవన ప్రమాణం మెరుగుపరచడమే పార్టీ యొక్క ప్రధాన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు.



## నియోజకవర్గం అధ్యక్షులు పొలవేణి నరేష్ ఆధ్వర్యంలో
# బందు విజయవంతం

మన సాక్షి గొంతుక గోదావరిఖనిరామగుండం నియోజకవర్గం తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొలవేణి నరేష్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో తెలంగాణ బంద్ భాగంగా బంద్ పిలుపును ఇవ్వడం జరిగింది. ఈరోజు బంద్ విజయవంతం జరిగింది రాష్ట్రంలో బీసీలను అణిచివేస్తున్న తెలంగాణ బంద్ కు పిలుపు ఇవ్వడం తో పెద్దపల్లి జిల్లా రామగుండం లో తెలంగాణ బీసీ ప్రజా సంఘం నాయకులు బంద్ విజయవంతం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు రాళ్లబండి ప్రసాద్ రామగుండం అధ్యక్షులు పోలవేణి నరేష్ రామగుండం ఉపాధ్యక్షులు గర్వంగుల శ్రీకాంత్ గౌడ్ ఎనగందుల మల్లేష్ మత్రి శంకర్ మిల్ పూరి శ్రీకాంత్పొన్నాల సంహిత్ నాయిని అన్వేష్ ఆకుల వినయ్ మహేష్ నిహాల్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఈఓ పై వెంటనే.చర్య తీసుకోవాలని లింగాపురం గ్రామస్తులు ఫిర్యాదు



మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం మా గ్రామమైన లింగాపూర్, లోని ప్రాథమికోన్నత పాఠశాల లింగాపూర్, మండలం అంతర్గాం. ఉత్తర్వుల ద్వారా వచ్చిన ఉపాధ్యాయుని నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సమాచారం లేకుండా ఎంఈఓ సారు తమ ఇష్టానుసారంగా ఉపాధ్యాయుని వేరే చోటుకి పంపించడం జరిగింది. ఈ విషయమై తల్లిదండ్రులైన మేము, ఎంఈఓ ఏకాంబరం. అడుగగా మాతో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది .ఆ మీటింగ్ లో కూడా మా పాఠశాలలో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ తరగతులలో విద్యార్థుల సంఖ్య అధికంగానే ఉంది అని తెలిపినప్పటికీ, సమస్యను పరిష్కరించకుండా ఎలాంటి స్పందన లేకుండా లేచి వెళ్లిపోవడం జరిగింది .మేము మా పిల్లలని కూడా తీసుకెళ్తామని చెప్పినప్పటికీ దీనిపై కూడా ఎలాంటి స్పందన లేకుండా మీ ఇష్టమని చెప్పి స్కూల్ నుండి వెళ్లడం జరిగింది. తర్వాత రోజు కూడా ఉదయం పిల్లలతో సహా తల్లితండ్రులము స్కూల్ కి వచ్చి వినతి పత్రం ఇచ్చాము. ఎంఈఓఫోన్ చేయగా మేము ఎట్టి పరిస్థితులలో మీకు మీ స్కూలుకి ఉపాధ్యాయుని ఇవ్వలేము. అని తెలిపారు. తల్లిదండ్రులమైన మేము ఇది నిబంధనకు విరుద్ధమని ఎంఈఓ ఏకాంబరం అడగగా ఏమాత్రం స్పందించలేదు. పిల్లల్ని తీసుకెళ్తామని అంటే మీ ఇష్టం అని చెప్పి ఫోన్ పెట్టేయడం జరిగింది .ఈ విషయమై డీఈవో ఈ సమస్య గురించి వినతి పత్రము వాట్సాప్ ద్వారా పంపించినప్పటికీ ఈ సమస్యపై ఎలాంటి స్పందన లేదు. మరుసటి రోజు అధికారులు ఎవరూ ఈ సమస్యపై స్పందించకపోవడంతో మా పిల్లల యొక్క భవిష్యత్తు దృష్ట్యా స్కూల్ బయటికి ఉపాధ్యాయులందరినీ పిల్లల్ని తీసుకొని వెళ్లి చివరి ప్రయత్నం గా మరొకసారి ఎంఈఓ డిఇఓ కూడా ఫోన్లో సంప్రదించగా వారు సమస్యను పరిష్కరించకపోగా ఎలాంటి స్పందన లేకుండా మీ ఇష్టమని మాట్లాడడం జరిగింది. దీనితో గేటుకు తాళం వేయడం జరిగింది .తర్వాత మా పిల్లల తో సహా మేము ఎమ్మెల్యే కలిసి సమస్య గురించి వివరించి వినతి పత్రం సమర్పించి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.

# నాయకుడా..? సేవకుడా..?

## బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రఘునాయక్





( మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం పరిధికి చెందిన ఏనుగు చెరువు తండా.. రఘు నాయక్ మాట్లాడుతూ.. పెద్దపల్లి నాగారం గ్రామం పెట్రోల్ బంక్ నుండి ఏనుగు చెరువు తండ వరకు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా చెట్లు రావడంతో.. సొంత డబ్బులతో.. ఏనుగు చెరువు తండా వెళ్లే దారి పూర్తిగా.. చెట్లను తీసివేయడం జరిగింది.. గత కొద్ది రోజులుగా.. మూలమలుపులు ఎక్కువగా ఉండడం వలన చీకటి అయిపోతే విద్యుత్ లైట్లు లేకపోవడంతో చెట్లు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా ఉన్న కారణంగా.. రోడ్డుపై వెళ్లే వాహనదారులకు చాలామంది ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న రఘునాయక్ వెంటనే స్పందించి.. సొంత డబ్బులతో.. మూలమలుపులలో చాలామంది చెట్లు పెద్ద ఎత్తున ఉన్న కారణంగా.. కింద పడే అవకాశం ఉంది అంటూ.. ఏనుగు చెరువు తండావాసులకు ఎలాంటి ఇబ్బందులు కలవకూడదని ఈ యొక్క కార్యక్రమం చేపట్టానని తెలియజేశారు ఏనుగు చెరువు తండా ప్రజలు రఘు నాయక్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పెద్దపులినాగారం వాసులతోపాటు ఏను చెరువు తండా వాసులు ఈ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

# సర్వాయ్ పాపన్న స్ఫూర్తి ఆదర్శనీయం: కెఎల్ఆర్



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళు లు అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.మహేశ్వరం మండలం అమీర్ పేటలో ఓటచోరీ పై సంతకాల సేకరణలో భాగంగా తెలుగు చక్రవర్తి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని భూస్వాములు, జాగీర్ దార్లను ఎదిరించిన యోధుడు సర్వాయి పాపన్న అనికొనియాడారు.తెలంగాణ పౌరుషాన్ని మొఘల్ సామ్రాజ్యానికి చూపి... గోల్కొండ కోటపై విజయపతాకం ఎగరేసిన సామ్రాట్ సర్దార్ జీ అన్నారు.ఆయన స్ఫూర్తితోనే బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి 42శాతం రిజర్వేషన్లు కల్పించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా పడ్డా... పార్టీపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్లలో వెనక్కి తగ్గబోమని కిచ్చెన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# సిపిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన:ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజక వర్గంఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నాగార్జునసాగర్ నియోజక వర్గంలో వివిధ మండలాలోని గ్రామాలకు చెందిన లబ్ధి చేకూరిన బాధిత కుటుంబాలకు సీఎం సహా నిధి క్రింద మంజూరైన 13 మంది బాధిత కుటుంబాలకు 4,15,000 రూపాయల చెక్కులను అందజేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం సి కోటిరెడ్డి

# హాలియా మున్సిపాలిటీ పరిధిలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంప్ నిర్వహణ




మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపల్ కార్యాలయ పరిధిలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంప్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనధికార వ్యర్థ సేకరణకారులు (ఇన్ఫర్మల్ వేస్ట్ పికెర్స్) అనగా కాగితాలు, ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను సేకరించి జీవనోపాధి పొందుతున్న వారిని గుర్తించడానికి మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర సామాజిక న్యాయం మరియు అధికార పరిరక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నమస్తే పథకం అమలు చేయబడుతుందని తెలిపారు.ఈ పథకం ద్వారా వ్యర్థ సేకరణకారులకు గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆరోగ్య బీమా, నైపుణ్యాభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా, ఈ కార్యక్రమం ద్వారా వీరికి ఇతర ఆర్థిక వనరులు సృష్టించుకునే అవకాశాలు కూడా కల్పించబడతాయని కమిషనర్ వివరించారు.క్యాంప్ లో సిబ్బంది వారికి ఈ పథకం యొక్క ఉద్దేశ్యాలు, లాభాలు, నమోదు ప్రక్రియ మొదలైన విషయాలను వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గా రెడ్డి, పర్యావరణ ఇంజనీర్ శ్రీ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, అలాగే వ్యర్థ సేకరణకారులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం రాష్ట్ర జ జనాభాలో సగ భాగమైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలని నిడమనూరులో సిపిఎం జిల్లా కమిటీసభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు అన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం బీసీలకు జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు అమలు కు జీవో నెంబర్ 9 ని తీసుకొచ్చి అమలుకు పూనుకుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియ సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దీనిని ప్రజాస్వామిక వాదులు స్వాగతించాల్సిన విషయం, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నించే శక్తుల పట్ల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వహించి తగిన బుద్ధి చెప్పాలని వారన్నారు. మతోన్మాదాన్ని కుల వ్యవస్థను ప్రోత్సహించే బిజెపి పార్టీ బీసీలకు 42 శాతాన్ని రిజర్వేషన్లను అంగీకరించలేకపోతుందని, 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటే ఆ పాపం బిజెపి ప్రభుత్వాన్ని దేన ని వారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 42 శాతం రిజర్వేషన్ అమలను స్వాగతిస్తూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, , ముత్యాల కేశవులు, విజమూరి శివ,వింజమూరు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు,



# ప్రమాదకరంగా కరెంట్ తీగలు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్

మధిర మండలం తొండలగోపవరం నుంచి దెందుకూరు మెయిన్ రోడ్ లో గత మూడురోజులు క్రితం కురిసిన గాలివానకు మెయిన్ రోడ్ పక్కన ఉన్న త్రీఫేస్ కరెంటు తీగల పై సుబాబుల్ చెట్టు విరిగి పడి కరెంట్ తీగలు రోడ్ వైపుకు ప్రమాదకరంగా వాలిపోయి ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తొండల గోపవరం మరియు దెందుకూరు మెయిన్ రోడ్డు కావడంతో అటువైపుగా ఆటోలు బైకులు పై ప్రజలు ఎక్కువగా ప్రయాణిస్తు ఉంటారు.కరెంటు తీగలు తగిలి ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి చెట్టుని తొలగించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసి త్రిఫేస్ కరెంట్ సప్లయ్ అయ్యేలా చూడాలి అని గ్రామ ప్రజలు అటుగా ప్రయాణిస్తున్న వారు కోరుతున్నారు.



# పరామర్శ

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నగారం గ్రామంలో చల్ల నర్సిరెడ్డి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి వారి ఇంటికి చేరుకొని పరమార్శించి వారి కుమారులు, కాంగ్రెస్ నాయకులు,చల్ల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్ రెడ్డి, రిటైర్డ్ ఆర్మీ జవాన్, చల్ల ప్రభాకర్ రెడ్డి ,లను పరంమర్శించి వారికి అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కొల్ల నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు, అముదల సుధాకర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బత్తిని రాజలింగం, సవాదు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ఆందోళన గురి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకం కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 9 ని పెండింగ్ లో ఉన్న ఎలక్షన్ కోడ్ అని ప్రజలను మభ్యపెట్టి ఆందోళన గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి భయంతో తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలోబిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జనరల్ సెక్రెటరీ మినలాపురం జలంధర్, భాస్కర్,కుమారు,నరేష్,తదితరులు పాల్గొన్నారు.



# కూలిన బ్రిడ్జి ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

### స్థానిక ఎమ్మెల్యే, తక్షణ చర్యలకై అధికారుల తోసమీక్ష సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం, పేరూరు గ్రామం లో వర్షాల కారణంగా కూలిపోయిన రహదారి బ్రిడ్జి ని పరిశీలించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి ఈ మధ్య కురుస్తున్న భారీ వర్షాల వల్ల పేరూరు చెరువు అలుగు వద్ద వరద ఉదృతి కారణంగా హాలియా మదారి గూడెం నుండి పేరూరు,బోయగూడెం వెళ్లే దారిలో బ్రిడ్జి కూలి రాక పోకలకు అంతరాయం ఏర్పడి%శీ%ది విషయం తెలుకున్న స్థానిక శాసన సభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి పరిస్థితి పై అధికారుల తో సమీక్ష జరిపి తక్షణమే మరమ్మతులు చెపట్టి శాశ్వత బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.



# పోలీస్ స్టేషన్ పనులను వేగవంతం చేయాలి

### : రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్ ఐపీఎస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పనులను వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ పనులను నార్సింగి ఏసిపి వెంకటరమణ గౌడ్ తో కలిసి స్వయంగా డిసిపి పరిశీలించారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ భవనానికి నాణ్యమైన మెటీరియల్ ను వాడాలని కాంట్రాక్టర్ కు సూచించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పోలీసు అధికారులకు డిసిపి ఆదేశించారు. డిసిపి వెంట సీఐలు శ్రీనివాస్ గౌడ్, సమరం రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.



# కో-కో పోటీల్లో ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ విద్యార్థినుల విజయం

శంషాబాద్, అక్టోబర్ 10(మన సాక్షి గొంతుక)శంషాబాద్ మండల స్థాయి కో-కో క్రీడా పోటీల్లో ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచి పాఠశాలకు ఘనత తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ కమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ“మన విద్యార్థినులు క్రీడా రంగంలో చూపించిన చురుకుదనం, కృషి ఎంతో ప్రశంసనీయం. కో-కో ఆటలో మండల స్థాయిలో విజయం సాధించడం గర్వకారణం. క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి. ఇలాగే క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగితే రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధిస్తారని నమ్మకం ఉంది,” అన్నారు. అలాగే పీఈటీ లైన ఆనంద్, రవి, రాజు విద్యార్థినులకు నిరంతరం మార్గదర్శకత్వం అందించినందుకు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ ముందుండి విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినులు, టీచర్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో మార్మోగింది.

# శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడైన కట్టా సుధాకర్ రెడ్డికి బీజేపీ నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు



షాద్ నగర్, అక్టోబర్ 10(మన సాక్షి గొంతుక)శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించబడిన శ్రీ కట్టా సుధాకర్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ “భగవాన్ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో సుధాకర్ రెడ్డి మరింత ఆధ్యాత్మిక సేవలకు ముందడుగు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆయన సేవా భావం, సమాజానికి అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమవుతాయి,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు గిరివర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# విజయ దుర్గ సేవా సమితి అమ్మవారి ఆశీస్సులతో



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 10 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అన్ని శుక్రవారం విజయదుర్గ అమ్మవారి భక్తులు కోరిన కోరికలను తీరాయి అని భక్తులు నమ్మకంతో ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారిని,చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చి భారీ సంఖ్యలో వచ్చి ఈ సంవత్సరం విజయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారని శుక్రవారం విజయ దుర్గ సేవాసమితి గొల్లపెల్లి వారుఓ ప్రకటన లో తెలిపారు. ఇకముందు కూడా గొల్లపెల్లి మండల ప్రజలకు అన్ని రంగాల్లో విజయం సాధించాలని విజయదుర్గ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు



# జేఏసీ ఎదుగుదల భరించలేక పరువు నష్టం దాఖ.!

షాద్ నగర్. మన సాక్షిఫరూక్ నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామం మరోసారి రాజకీయ దుమారానికి కేంద్రబిందువైంది. జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ తోట్ల రాఘవేందర్ ముదిరాజ్ పై మాజీ వైస్ ఎంపీపీ పరువు నష్టం దావా నోటీసులు జారీ చేయడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ చర్యను ఖండిస్తూ జేఏసీ నాయకులు గ్రామంలోనే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. జేఏసీ ఎదుగుదలను భరించలేక ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వారు మాట్లాడుతూ..కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి 200 గజాల స్థలాన్ని గ్రామ అభివృద్ధి కోసం దారదత్తం చేశాడు. గ్రామ గ్రూప్‌లో జరిగిన చర్చలో తోట్ల రాఘవేందర్ ముదిరాజ్ గత పాలకులు అభివృద్ధిని పక్కనబెట్టి స్వలాభం కోసం పని చేశారని వ్యాఖ్యానించగా, దానికి ప్రతిగా పరువు నష్టం దావా వేసారని వెల్లడించారు. తొమ్మిది సంవత్సరాలుగా ఈ స్థలం సమస్యకు శాశ్వత పరిష్కారం రాలేదు. ఇప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలంతా ఐక్యమై ఆ స్థలాన్ని గ్రామా అభివృద్ధికి మానవత్వంతో దార దత్తం చేశాడు. నరేందర్ గతంలో ఆ భూమిని అప్పగిస్తానని మాటిచ్చారు. కానీ నెరవేర్చలేకపోయారు. మీ జోక్యం తో 15 మందిపై కేసులు నమోదయ్యాయి కోర్టు చుట్టూ 9 ఏళ్లు కాలయాపన చేశారని అలాంటి దుస్థితి తీసుకువచ్చిన ఈనాడు తమపై పరువు నష్టం దావా కేసు వేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇప్పుడు మాట మార్చి తప్పుడు ఆరోపణలతో పరువు నష్టం దావాలు వేస్తున్నారు. ఇది మీ రాజకీయ పతనం ఆరంభం మాత్రమే. మీ అక్రమ బాగోతాలను ఒక్కొక్కటిగా వెలుగులోకి తీసుకువస్తామని వారు హెచ్చరించారు. డబ్బు మదంతో, కుల ఆధిపత్యంతో దమనకాండ నడపడం ఇక సాధ్యం కాదు. ఇక నుంచి జేఏసీ సమాజంలో మార్పు తెస్తుంది. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం అని నాయకుడు నాగరాజు స్పష్టం చేశారు. మీరు పెట్టిన కేసుకు చట్టపరంగా దీటుగా సమాధానం ఇస్తాం, కానీ ప్రజల ముందు నిజాలు బయటపెడతామన్నారు. ఈ సమావేశంలో మండల జేఏసీ నాయకులు చెన్నయ్య, నాగరాజు, రాజు, శీను, కురుమ మల్లయ్య, రమేష్, ప్రవీణ్, రామస్వామి, చిన్న చిన్నయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు.ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి,రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి.రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని,సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు.అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు.జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి.పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు.ఎన్.సి.డి.సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం,ఎం.ఎల్.హెచ్.పి.పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి.పరిధిలో డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని,దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు.పారిశుద్ధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు.టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని,నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు.ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు.డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని,ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీ-హబ్ పని చేయాలని అన్నారు. పి.హెచ్.సి.పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.కళావతి బాయి,వివిధ ప్రోగ్రాం అధికారులు,వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సొంతంగా రైతులు మోటార్ల మరమ్మత్తులు ప్రయత్నాలు చేయకూడదు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 10 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమాన్ని శుక్రవారం గొల్లపెల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా చిలువకోడూర్ విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ రాకేష్ రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ బోర్లకు నాసిరకం వైర్లను కాకుండా నాణ్యమైన వైర్లను వాడాలి కెపాసిటర్లను తప్పనిసరిగా అమర్చుకోవాలని రైతులు ఎలాంటి విద్యుత్ మరమ్మత్తులకైనా సొంతంగా ప్రయత్నించకుండా విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి విద్యుత్ సంబంధిత సేవలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మహేష్,లై ఇన్స్పెక్టర్ అఫ్ అబ్దుల్ లైన్మెన్ శ్రీధర్, అసిస్టెంట్ లైన్మెన్లు నరేష్, రమేష్, తిరుపతి,రమేష్, రైతులు లింగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాజేశ్వరరావు, లక్ష్మణరావు లచ్చన్న, మునేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు

# దళిత చీఫ్ జస్టిస్‌పై దాడి తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:)శంషాబాద్,భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ,రాజ్యాంగ స్ఫూర్తి,ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసినట్టేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ తీవ్రంగా ఖండించారు.శంషాబాద్‌లోని సిద్ధంకి డా.బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల రంగారెడ్డి జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ:-సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి మీద లాయర్ రాకేష్ కిషోర్ చేసిన దాడి దేశ ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడటానికి సుప్రీంకోర్టు ఈ ఘటనను సుమోటోగా తీసుకొని, దాడికి పాల్పడిన అడ్వకేట్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, దాడి వెనుకున్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఒక దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నది ఓర్వలేని ఆధిపత్య శక్తులు ఈ దాడికి పాల్పడ్డాయి.ఇది కేవలం వ్యక్తిపై కాకుండా దళిత ఆత్మగౌరవంపై దాడి అని మండిపడ్డారు.దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్‌పై శాఖపరమైన చర్యలకే పరిమితం కాకుండా అతని బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని రద్దు చేసి చట్టప్రకారం కఠిన శిక్షలు విధించాలని ఆయన కోరారు.చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడికి నిరసనగా,గౌర్ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 10 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా.సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని పెంచుతూ,వీధుల్లో ఉన్నంతగా సుప్రీంకోర్టులోనూ దాడి చేయడం అత్యంత హేయం.రాజ్యాంగం,న్యాయవ్యవస్థను కాపాడటానికి మేము నిరంతరం పోరాటం చేస్తాం అని రాగళ్ల ఉపేందర్ మాదిగ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకరరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ,ఎం ఎస్ పి మండల ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ,మున్సిపాలిటీ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ,అలాగే రత్నం మాదిగ,బక్కని రవి మాదిగ,ఐత రమేష్ మాదిగ,కడిగళ్ల ప్రవీణ్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.



## దాతల చేయూత అభినందనీయం: చేవెళ్ల ఎంఈఓ పురాన్ దాస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కమల మనోహర్ బాబు దంపతులు విద్యార్థులకు దుస్తులు, బూట్లను ఎంఈఓ పురన్ దాస్, ప్రధానోపాధ్యాయులు ఎం.డి మునీర్ పాషా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేసే దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించినప్పుడు ఇదే తరహాలో పేదవారికి సహాయం చేయాలని కోరారు. ధనం చాలా మంది దగ్గర ఉన్నప్పటికీ దానగుణం కొందరిలోనే ఉంటుందని, అలాంటి వారిలో కమల టీచర్ దంపతులు ఒకరని కొనియాడారు. వారు చేసిన సేవ గుణం ఎప్పటికీ వారి వెంట ఉంటుందని చెప్పారు. దాత మనోహర్ బాబు మాట్లాడుతూ భగవంతుడు తనకిచ్చిన దానిలో కొంత విద్యార్థులతో పంచుకుంటున్నానని అన్నారు. పేద విద్యార్థులకు సహకారం అందించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కలసి దాతను విద్యాధికారి సమక్షంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రేణు, అంగన్వాడి కార్యకర్త స్వరూప, ఆశ కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

## క్రైస్తవుల మత విశ్వాసాల పై జరిగిన దాడిగా భావిస్తున్నాం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్. బోనకల్ మండల పరిధిలో గల గోవిందపురం (ఎల్) గ్రామ శివారులో గల చర్చిని కూల్చిన ప్రదేశాన్ని గ్రామస్తులతో కలిసి సందర్శించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి.. ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ గోవిందాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి రాంబాబు ఏడు సంవత్సరాల నుండి వారసత్వంగా వచ్చిన తన పట్టా భూమిలో ఏసుక్రీస్తు చర్చిని తన స్వయంకృషితో రేకుల షెడ్డు తో నిర్మించుకొని తన విశ్వాసాలు ఆధారంగా ప్రార్థనలు నడుపుకుంటున్నాడు.ఎవరికి ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నడుస్తున్న చర్చిని గత రాత్రి 9:30 ప్రాంతంలో కొందరు దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఉన్మాదంతో మత పిచ్చితో ఒక జెసిపి లాంటి యంత్రంతో రేకుల షెడ్ ని కూల్చి వేసినట్లుగా స్పష్టంగా అక్కడ ఆనవాళ్లు కనపడుతున్నాయి.కూల్చివేత మనుషులతో అయ్యే పని కాదని కావాలనే కుట్రతో అరాచకాలు చేయాలని వక్రబుద్ధితో చేసినట్టు ఎవరికైనా అర్థమైద్ది స్వయంగా వచ్చి పరిశీలించిన తెలిసిపోద్ది, ఆస్థలంలో సిమెంటు ఇనుము తో నిర్మించినటువంటి ఏసుక్రీస్తు శిలువను తీసుకొని నాగార్జునసాగర్ బ్రాంచ్ కెనాల్లో పడవేసినారు.ఇది మనుషులకు సాధ్యం కాదు,అది చాలా బరువు గల సిలువ, జెసిపి గాని ప్రోక్లైన్లతో గాని తీసుకుపోయి చర్చికి కొద్ది దూరంలో ఉన్న కాలువలో పడవేయటం దుర్మార్గమైన అనాగరికమైన చర్య,ఇది ఒక్కరు ఇద్దరితో అయ్యే పని కాదని దీని వెనక ఎవరెవరు ఉన్నారో వాస్తవాలు బయటికి రావాలి, ముఖ్యంగా గ్రామం మరియు మండలంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు స్పందించాలని ఇటువంటి అరాచకమైన చర్యలను అందరూ ఖండించాలని కోరుతున్నాము. 9:30 ప్రాంతం రాత్రి అంటే అది రాకపోకలు జరిగే టైమే,పెద్ద సమయమే కూడా కాదు అంత ధైర్యంగా ఒక మత విశ్వాసానికి సంబంధించిన చర్చిపై దాడి చేసి ధ్వంసం చేయడం మామూలు విషయం కాదని ఇది క్రైస్తవుల మత విశ్వాసాల పై జరిగిన దాడిగా భావిస్తున్నాం.ఈ దాడి చేసిన వారు, దాడి వెనక ఉన్నవారు ఎంతటి పెద్దవారైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం, ఈచర్చి ధ్వంసం ఘటనపై ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని కోరుతున్నాం.పక్కనే నిర్మాణంలో ఉన్న ఇంటర్నేషనల్ ఇంటిగ్రేట్ స్కూల్ చుట్టూరా పెద్దపెద్ద సీసీ కెమెరాలు ఉన్నాయని చర్చికి కొద్ది దూరంలో ఉన్న ఎల్లమ్మ గుడి దగ్గర కూడా సీసీ కెమెరాలు ఉన్నాయని తక్షణమే అధికారులు ఆసీసీ ఫుటేజీని స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాం.ఇది మత విశ్వాసాలకు సంబంధించిన సున్నితమైన అంశం నేడు దేశ వ్యాప్తంగా క్రిస్టియన్ల పై చర్చిలపై దాడులు జరుగుతున్న విషయం నిత్యం చూస్తున్నాం.ఈ చర్చిని ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రశాంత వాతావరణం ఉండేలాగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## జల్ పల్లిలో మున్సిపల్ విభాగాల పనితీరుపై సమీక్ష

(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) శుక్రవారం నాడు జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటనారాయణ అధ్యక్షతన జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ విభాగాల పనితీరుపై సమీక్షా సమావేశం జరిగింది.సమావేశంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, సానిటేషన్, అకౌంట్స్,పర్యావరణం,ఎం.ఈ.ఎం.పి. ఎం.ఏ మరియు టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరు పరిశీలించబడింది.ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేయాలని,నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు.పన్నుల వసూళు, రహదారుల మరమ్మతులు,శుభ్రత కార్యక్రమాలు, ఖర్చుల స్పష్టత,మొక్కల సంరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశానికి కమిషనర్ బీ.వెంకట్రామ్,డిప్యూటీ ఈఈ ఇష్రత్ ఆయేషా తాన్వీర్,రెవెన్యూ ఆఫీసర్ జ్యోతి,మేనేజర్లు ఎస్.ఎం.అర్షద్ అహ్మద్,వినయ్ కుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్ మొయిన్ బాబా,అకౌంటెంట్లు అబ్దుల్ హకీమ్,మహేష్, టీఎంసీ ఇన్‌చార్జ్ శివకుమార్,వార్డు అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు

# జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడియత్నాని ఖండిస్తూ



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 10 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడియత్నాని ఖండిస్తూ పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాదిగ సంఘ భవన్ లో ఎమ్మార్పీస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడియత్నాని ఖండిస్తూ ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం, దేశంలో న్యాయాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తి పై ఈ రకమైన దాడులకు పాల్పడితే..సామాన్యుల పరిస్థితి ఏంటన్నారు ఇలాంటి దాడులు పునరావృతం కావద్దు అన్నారు దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ఆయన వెనుక ఉన్న వారిపై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13 న సోమవారం రోజున అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు 17 న అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టి. ప్రదర్శన అనంతరం తహశీల్దార్ లకు వినతి పత్రం సమర్పిస్తాం అలాగే ఈ నెల 22 న హైదరాబాద్. పెద్ద ఎత్తున భారీ నిరసన ర్యాలీ ప్రదర్శన ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకినపల్లి సతీష్,జిల్లా జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు,నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ కో ఇంచార్జి పోడేటి సునీల్, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి చిర్ర లక్ష్మణ్,కోల్లూరు సురేందర్ మల్యాల మండల ఇంచార్జి ముప్పరపు రామస్వామి, పెగడపల్లి మండల అధ్యక్షులు మొధంపల్లి అంజన్న,జగిత్యాల రూరల్ మండలం ఉపాధ్యక్షులు మరంపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక కోసం హైకోర్టులో రిట్ పిటిషన్-రావిచెట్టి శ్రీనివాస్



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:)రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం దెబ్బడగుడా గ్రామానికి స్మశానవాటిక కేటాయించాలని గ్రామవాసి రావిచెట్టి శ్రీనివాస్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.గ్రామంలో అంత్యక్రియల కోసం ప్రత్యేక స్థలం లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని ప్రజా ప్రయోజనార్థం స్మశానవాటిక తక్షణమే కేటాయించమని కోర్టును అభ్యర్థించారు




## పోగొట్టుకున్న బంగారు నెక్లెస్ ను బాధితురాలికి అందించిన జనగామ పోలీసులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జనగామ మండలం మరిగడి గ్రామానికి చెందిన భార్యాభర్తలు పుట్ట శ్రవణ్ అశ్విని లు జిల్లా కేంద్రాల్లోని ఓ జ్యువెలరీ షాపు లో నెక్లెస్ కు వంకు పెట్టించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో తన బ్యాగ్ కనపడక పోయేసరికి జనగామ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.సిఐ ఆదేశాల మేరకు ఎస్సై భరత్, క్రైమ్ సిబ్బంది కరుణాకర్ వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేసి బ్యాగును వెతికి పట్టుకుని 3 తులాల నెక్లెస్ ను బాధితురాలికి అందజేశారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోదు:నాగార్జున సాగర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలను గుర్రంపొడులో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకులు, ఉద్యమశీలి, ప్రజా నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నోముల భగత్ అని ప్రశంసించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, మండల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు



## దాడిని నిరసిస్తూ ఈ నెల 13న చలో కలెక్టరేట్ ...


మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 10 హైదరాబాద్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు. ఏకాశిల పార్క్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఈ దేశ అత్యున్నత న్యాయ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న బిఆర్ గవాయి పైన దాడి జరగడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు మరియు బిఆర్ గవాయి ఒక దళిత బిడ్డ కాబట్టి ఆయనపై జరిగిన దాడిని యావత్తు దేశం లో ఉన్న దళిత సమాజం పైన మరియు న్యాయ వ్యవస్థ మీద భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా తాము భావిస్తున్నామని అన్నారు. బిఆర్ గవాయి దళితుడు కాబట్టే దళితులు మమ్మల్ని ఏం చేయలేరు అనే అహంకారం ఆ దాడి చేసిన లాయర్ లో ఉంది కాబట్టే కోర్టు హాలు అని చూడకుండా ఈ దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నాడని కూడా లెక్క చేయకుండా తన కాలికి ఉన్న బూటును తీసి గవాయి పైన విసిరాడని ఇది ముమ్మాటికి అహంకార చర్య అని అన్నారు. గవాయి పైన జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని దాంట్లో భాగంగా ఈనెల 13న జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని ఈ యొక్క కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రతి దళిత బిడ్డ సంఘాల కతీతంగా సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి వందలాదిగా తరలివచ్చి గవాయికి మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.



## అతుకులతోనే సరి పెడతారా... రోడ్డును పునరుద్ధరించరా...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 10 బాలానగర్ నుండి బల్కంపేట్ అమీర్ పేట్ వెళ్లే రహదారిలో ఉన్న ఫతేనగర్ ఫ్లైఓవర్ గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన ఫ్లైఓవర్ పై గుంతలు ఏర్పడి నరక కూపంగా మారింది. నూతన ఫ్లైఓవర్ గత ప్రభుత్వ హయాంలో మంజూరైనప్పటికీ అది నిర్మాణానికి నోచుకోలేకపోయింది. కనీసం రోడ్డు గుంతల మయంగా మారి నెలలు గడుస్తున్నప్పటికీ పట్టించుకునే అధికారులు లేక ఫతేనగర్ ఫ్లైఓవర్ శిధిలావస్థకు చేరుకుంది. నిత్యం వేలాది వాహనాలు వెళ్లే ఈ ఫ్లైఓవర్ పై నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కానీ రోడ్డు పునరుద్ధరణ గాని అధికారులు చేయడం లేదు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన బల్కంపేట ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో వేలాది వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ లో చిక్కుకుపోతున్నాయి. ఎల్లమ్మ దర్శనానికి దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర మంత్రులు వాణిజ్య వ్యాపారవేత్తలు వారి సతీమణులు దర్శనానికి వచ్చిన ఈ ఫ్లై ఓవర్ వైపు కన్నెత్తి చూడడం లేదు. గత కొన్ని రోజుల క్రితం మన సాక్షి గొంతుక లో వార్త ప్రచురితమైన తర్వాత అధికారులు రోడ్డును పునరుద్ధరించలేక అక్కడక్కడ ప్యాచ్ వర్క్ చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు రవాణా శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఫ్లైఓవర్ పై నూతన రోడ్డును వెయ్యాలని వాహనదారులు కోరుకుంటున్నారు. లేదంటే ఫ్లైఓవర్ గుంతల మయం ఎక్కువై కూలిపోయే ప్రమాదం ఉందని ఇది ప్రభుత్వ పెద్దలు గమనించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నల్ల బ్యాడ్జీలతో నిరసన



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు చిర్ర వీరస్వామి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీసుకు వచ్చిన జీవో బలహీనమైనది.అందువల్లనే అగ్రకులాల వాళ్లు పిటిషన్ వేస్తే హైకోర్టు స్టే విధించిందని,నేడు బీసీ లు అందరికీ బ్లాక్ డే అని బీసీల అందరిని అవమానించడం అని,మద్రాస్ తరహాలో బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ బిల్లును ఆమోదించాలని,దానికి రాజ్యాంగబద్ధత ఉంటుందని, స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా అన్ని రంగాల్లో వెనకబడ్డారు నష్టపోయారని మేమేంతో మాకు అంత వాటా కావాలని రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం చట్టబద్ధత రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాలని అదేవిధంగా పార్లమెంట్లో కూడా 50 శాతం బీసీ బిల్లు పెట్టి ఆమోదించాలని అదేవిధంగా బీసీల అందరికీ జనాభా దామాషా ప్రకారం విద్యలో వైద్యలో ఉపాధిలో అన్ని రంగాల్లో సమాన వాట కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.తెలంగాణ రాజ్యాధికా పార్టీ జిల్లా నాయకులు మంద దిలీప్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టరేట్ ఏఓ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గండి ప్రవీణ్,శాద నరేష్,దూసరి శంకర్ గౌడ్,ముక్క విష్ణు,ఎండి సిరాజ్ ,ఔనేష్,తదితరులు పాల్గొన్నా



## రిజర్వేషన్లపై హైకోర్టు స్టే

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:)రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి తెలిపినట్లు,రిజర్వేషన్లలో 50 శాతం కంటే ఎక్కువ కాకుండా ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ఉన్నప్పటికీ,సీఎం రేవంత్ రెడ్డి దీనిపై అవగాహన లేకుండా చెప్పడం వల్ల న్యాయస్థానాలు కర్రు కాల్చి వాత పెట్టడం జరుగుతోందని అన్నారు.అంతేకాక, గ్రామాల్లో పరిపాలన కుంటుబట్టి పోయినందున, ఇకనైనా స్థానిక సంస్థల ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా ఉందని నరేందర్ రెడ్డి తెలిపారు.



# శబరిమలకు అయ్యప్ప భక్తుల మహా పాదయాత్ర

మన సాక్షి గొంతుక షాద్‌నగర్, అక్టోబర్ 10:శంషాబాద్‌లోని కవ్వగూడకు చెందిన అయ్యప్ప భక్తులు రాము చారి, రొడ్డ శ్రీనివాస్ ముదిరాజ్‌లు మాల ధరించి శబరిమలకు మహాపాదయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా యువ నాయకుడు బాలు ముదిరాజ్ వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి, భక్తి శ్రద్ధలతో స్వామిని దర్శించుకోవాలని కోరుకుంటున్నాం," అని అన్నారు. యాత్రలో పాల్గొన్న భక్తులు "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ నినదించారు.

## చర్చిని కూల్చివేసిన స్థలాన్ని పరిశీలించిన

# తహసిల్దార్ మద్దెల రమాదేవి







మన సాక్షి గొంతుక న్యూస్//మధిర నియోజకవర్గం ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 9:30 గంటల సమయంలో జెసిబి సహాయంతో చర్చిని సిలువను కూల్చివేసి ఎన్ఎస్పి కాలువలలో పడవేశారు.విషయం తెలుసుకున్న మండల తహసిల్దార్ శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకొని కార్యాలయ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి. బాధితుడు కొత్తపల్లి రాంబాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిలువ ను జెసిబి సహాయంతో ఎన్ఎస్పి కాలువలు పడవేసిన స్థలాన్ని కూడా పరిశీలించి చర్చి బాధితులు కొత్తపల్లి రాంబాబు,గ్రామస్తుల సమక్షంలో పంచినామా చేసి సిలువను తహసీల్దార్ కార్యాలయంకు తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వసీదా సుల్తానా జిపిఓలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# రైల్వే ఉద్యోగి అనుమానాస్పద మృతి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రం రైల్వే కోటర్స్ నందు ఎస్కే ఖాదర్ బాబు సుమారు వయసు 38 రైల్వే ఉద్యోగి అనుమానాస్పద స్థితిలో మృతి.గత రెండు రోజులుగా దుర్వాసన రావడంతో స్థానికులు పరిశీలించగా,ఖాదర్ బాబు మృతదేహం పురుగులు పట్టి కనిపించింది.వెంటనే సమాచారం అందుకున్న ఎస్ఐ పొదిలి వెంకన్న సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







# సర్వాయ్ పాపన్న స్ఫూర్తి ఆదర్శనీయం

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో కేవిఎల్ఆర్ మాట్లాడుతూ... బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.మహేశ్వరం మండలం అమీర్ పేటలో ఓటచోరీ పై సంతకాల సేకరణలో భాగంగా తెలుగు చక్రవర్తి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా పడ్డా... పార్టీపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్లలో వెనక్కి తగ్గబోమని కిచ్చెన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది.



తిరుమలాయపాలెం అక్టోబర్ 10 //మన సాక్షి గొంతుక//బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు అయింది అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ దందా వైఖరి మళ్లీ బహిర్గతమైంది.బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీ వర్గాలను మోసం చేస్తూ నాటకాలు ఆడింది. తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, కావాలనే హైకోర్టు విచారణను వాయిదా వేయించి స్టే తెచ్చుకోవడం ద్వారా బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకుంది. ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైంది." అని అన్నారు.ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు బి ఆర్ ఎస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుంది.

# బయోమందులపై తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారి.

**కోర్టు ఆదేశాలతో బయోమందు లు అమ్ముతున్నట్లు సమాచారం.....**

**నాసిరకం పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు..**

**మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి.....**



తిరుమలాయపాలెం అక్టోబర్ 10 //మన సాక్షి గొంతుక// మండల పరిధిలోని పిండిప్రోలు తిరుమలాయపాలెం, గ్రామంలో గురువారం బయోమందులపై తనిఖీలు వ్యవసాయ అధికారి నిర్వహించిన నా రెడ్డి సీతారాం రెడ్డి. బుధవారం మండల పరిధిలోని పలు వ్యవసాయ రసాయన దుకాణాలపై ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది డీలర్లు బయో పురుగు మందులను కోర్టు ఆర్డర్ల ఆధారంగా విక్రయిస్తున్నట్లు గుర్తించామని. ఇతర పురుగుమందులకు ప్రిన్సిపుల్ సర్టిఫికెట్ అనగా( సోర్స్ సప్లై ) సంబంధిత లైసెన్సుతప్పనిసరిగా ఉండాలి అన్నారు. నిబంధనలు విరుద్ధంగా ఎటువంటి పురుగు మందులు అమ్మిన, అధిక ధరలకు పురుగుమందులు విక్రయించిన వారిపై చట్ట పరమైన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు పురుగుమందుల విక్రయాలను అక్రమాలు ఏవైనా బయటపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పురుగు మందులకు వచ్చిన రైతులు జాగ్రత్తగా వివరించాలని ఆయన సూచించారు నాసిరకం బయోమందులు పంటలకు నష్టం కలిగించే అవకాశం ఉందని, గుర్తింపు పొందిన కంపెనీల ఉత్పత్తులను కొనుగోలు చేయాలని అనుమానస్పదమైన మందులు గురించి ఏదైనా సమాచారం ఉంటే వెంటనే వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలని మండలాధికారి నారెడ్డి సీతారామరెడ్డి సూచించారు.రైతులు మందులు కొనుగోలు చేసినప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆ బిల్లులపై రైతుల సంతకాలు కూడా ఉండాలని హెచ్చరించినారు. ఈ తనిఖీలలో వ్యవసాయ విభాగాధికారి మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు మండల పరిధిలోని తనిఖీలు మరికొన్ని రోజులు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# ప్రయోగాలు, ప్రాజెక్టులు మరియు క్షేత్ర పరిశీలన ద్వారా మాత్రమే జ్ఞాన నిర్మాణం జరుగుతుంది





తిరుమలాయపాలెం అక్టోబర్ 10 //మన సాక్షి గొంతుక //తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రయోగశాలలో ప్రయోగాలు చేస్తూ, చేయడం ద్వారా అభ్యసనం అనే కృత్యానికి తగిన విధంగా సైన్సును అభ్యసిస్తున్నారని సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు తమ తమ తరగతుల వారీగా ఉన్నటువంటి అన్ని రకాల ప్రయోగాలను చేస్తూ ఆయా అంశాలను నేర్చుకోవడం ద్వారా వారు, ఆయా అంశాల పట్ల నిజజీవితంలో కూడా ఆయా అంశాలను అన్వయించుకొంటారని చెప్పారు. ఉదాహరణకు నిల్వ నీటిలో దోమలు పెరిగడం ద్వారా అనేకమైన వ్యాధులు వస్తాయి- అనే అంశాన్ని ప్రత్యక్షంగా చూడడం ద్వారా నేర్చుకోవడం వల్ల, వారు నిజ జీవితంలో కూడా అన్వయించుకొని తమ ఇంటి పరిసరాలలో నిల్వ నీరు ఉండకుండా చూసుకుంటారని తద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకుంటారని చెప్పారు అదేవిధంగా పంట పొలాల పరిశీలన, నాట్లు వేయడం, కలుపులు తీయడం ఈ పనుల ప్రత్యక్ష పరిశీలన ద్వారా డిగ్నిటి ఆఫ్ లేబర్ ను తెలుసుకోవడం మరియు తాము రోజు తినే అన్నం రైతులు ఎంత కష్టపడితే వస్తుందో తెలుసుకోవడం ద్వారా ఎప్పుడు ఆహారాన్ని వృధా చేయరని, మరియు అన్ని పోషకాలతో కూడిన ఆహారాన్ని స్వీకరిస్తూ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని చెప్పారు.విద్యార్థులు కూడా ప్రయోగాలు ప్రాజెక్టు పనుల వలన మేము బడికి ఆకర్షితమై క్రమం తప్పకుండా రోజు పాఠశాలకు వస్తున్నామని తెలిపారు

# పిడుగుపాటుకు పశువుల కాపరిమృతి



వెంకటాపురం నూగురు అక్టోబర్ 10 మన సాక్షి గొంతుక వెంకటాపురం మండలం, కొండాపురం గ్రామానికి చెందిన ముద్రం సమ్మయ్య (46) అనే పశువుల కాపరి పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. ఈ దుర్ఘటనతో కొండాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.గురువారం మధ్యాహ్నం సమ్మయ్య తన పశువులను గ్రామ పరిసరాల్లో మేపుతుండగా ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అదే సమయంలో సమ్మయ్యపై పిడుగు పడడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. శరీరమంతా బొబ్బలు రావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే ఆయనను చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయినప్పటికీ, సమ్మయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం భద్రాచలంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శు క్రవారం వేకువజామునఆయన తుది శ్వాస విడిచారు.ఈ ఘటనపై వెంకటాపురం ఎస్ఐ కే. తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పశువుల కాపరి మృతితో కొండాపురం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతి చెందిన పశువుల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షుడి ఎన్నికకు జనగామ రానున్న అబ్జర్వర్లు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా నూతన డిసిసిఎంపికకై నేడు శనివారం రోజునజిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో పీసీసీ తరుపుననిర్వహించ తలపెట్టిన సమావేశానికి అబ్జర్వర్లు శంకరయ్య,పీసారి మహిపాల్ రెడ్డి,అవేజ్,శ్రీకాంత్ యాదవ్,జువాడి ఇంద్రరావు హాజరు కానున్నట్లు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.కావునా సమావేశానికి శాసనసభ్యులు,పార్లమెంట్ సభ్యులు,మండల కమిటీలు,అనుబంధ కమిటీలు,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్,మార్కెట్ కమిటీ చైర్మన్,పిఎసిఎస్ చైర్మన్లు,దేవస్థానం కమిటీ చైర్మన్,తాజా,మాజీ అధ్యక్షులు ముఖ్య నాయకులు హాజరై అధ్యక్ష పదవి కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.




## జోనల్ లెవెల్ వాలీబాల్ పోటీలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న నంది వనపర్తి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:జోనల్ లెవెల్ వాలీ బాల్ అండర్ 14 లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ నంది వనపర్తి. జోనల్ లెవెల్ లో జరిగిన ఆటల పోటీలలో వాలిబాల్ అండర్ 14, పోటీలో 46 టీం లు పోటీపడగా అందులో పిఎం శ్రీ నందివనపర్తి పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.టీం కెప్టెన్ శరత్ చాలా చాకచక్యంగా ఆడి జిల్లా టీంకి ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎ వెంకట రామ శాస్త్రి , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థులు, శ్రీనివాస్ పిడికి , అండర్ 14 టీమ్ విద్యార్థులకు ఘనంగా సన్మానించారు.



## అగ్రవర్ణ బీసీ వ్యతిరేకుల కుట్రలను బీసీలంత ఏకమై తిప్పికొట్టాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జనగామ పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాయ మల్లేష్ కురుమ ఆధ్వర్యంలో బీసీ నాయకులు అందరూ కలిసి హై కోర్టులో బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్నందుకు అన్ని బీసీ కుల సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిదిగా జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ లో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారని,గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న ఇట్టి రిజర్వేషన్ ను వ్యతిరేకిస్తూ న్యాయస్థానంలో అగ్ర కుల సంఘాల తరుపున కేసు వేయడం అగ్ర వర్ణ బీసీ వ్యతిరేకుల కుట్ర అని,అగ్ర వర్ణాల నాయకులు హై కోర్టులో పిటిషన్లు వేసి బీసీ లకు రావాల్సిన రిజర్వేషన్లు అడ్డుకుంటున్నారని అన్నారు.భవిశ్యత్ లో బీసీలంతా ఏకమై వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిఉందన్నారు.అన్ని రాజకీయ పార్టీలలోని బీసీలంత ఒక్క తాటిపై వచ్చి పోరాటం చేయాలన్నారు.42శాతం బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకించే ఏ రాజకీయ పార్టీకైన భవిష్యత్ లో జరగబోయే ఏ ఎన్నికలోనైనా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్,తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది మల్లేష్,జనగామ జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎదునూరి రవీందర్,కడారి ప్రవీణ్,గుజ్జుల మధు,సలేంద్రి శ్రీనివాస్ యాదవ్,గుండెటీ రామచందర్ గౌడ్,బండ ప్రభాకర్,మల్లేశం,కురాకుల నాగరాజు,పులిగిల్ల శివ బత్తిని అశోక్ గౌడ్,సింగారి ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మతిస్థిమితం లేని మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మతి స్థిమితం కోల్పోయిన మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించిన సఖీ సిబ్బంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన కల్లెడ సుజాత గత కొన్ని రోజుల నుండి మతిస్థిమితం కోల్పోయి మల్యాల మండలంలో తిరుగోతోందని గమనించిన కాంగ్రెస్ నాయకులు తాళ్ల హరినాథ్ సఖి కేంద్రం వారికి సమాచారం అందిచగా వారు మల్యాల వచ్చి సుజాత చెప్పిన ఇంటి చిరునామా ద్వారా మేడిపల్లి గ్రామంలో ఇంటికి తీసుకెళ్లి పోలీసుల సమక్షంలో బాధితురాలును అప్పగించారు. సహకరించిన తాళ్ల హరినాథ్, భాసోజీ సాయికి, సఖీ సిబ్బంది కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## అర్షద్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలో స్థానిక 29వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అనుచరుడు అర్షద్ ఊర్ రెహమాన్ (42) ఆనారోగ్యంతో మృతిచెందారు.వారి కుటుంబాన్ని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఉదయం ఫోన్ ద్వారా వారి కుటుంబసభ్యులనుపరామర్శించి,అనంతరం జనగామకు చేరుకుని భౌతికదేహాన్ని దర్శించి పూలమాల అర్పించి ఘన నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అర్షద్ గారు విశ్వసనీయ కార్యకర్తగా పార్టీకి అంకితభావంతో సేవలందించారు.వారి సేవలు మరువలేనివి" అని తెలిపారు.అలాగే వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నేతలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి విలువైన డ్రగ్స్ పట్టివేత..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 10 హైదరాబాద్ నగరంలోకి రాజస్థాన్ నుండి ఓపియం పప్పీ స్ట్రా డ్రగ్స్ అక్రమంగా సరఫరా చేస్తున్న డ్రగ్స్ నిందితులు భరత్ లోకేష్ లను మల్కాజ్ గిరి ఎస్ ఓ టి పోలీసులు కీసర పోలీసులు సంయుక్తంగా దాడి చేసి అరెస్టు చేశారు. వీరి నుండి సుమారు కోటి విలువైన డ్రగ్స్ నీ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు రాచకొండ సి పి సుధీర్ బాబు మీడియాకు తెలిపారు. రాజస్థాన్ నుండి అక్రమంగా డ్రగ్స్ తీసుకొచ్చి నగరంలో విక్రయిస్తున్నారని రాజస్థాన్ హెూటల్ మేనేజర్ గా పనిచేస్తూ డబ్బు ఎక్కువ మొత్తంలో సంపాదించేందుకు డ్రగ్స్ ముఠాతో వీరిద్దరూ కలిసి ఈ వ్యాపారం చేస్తున్నారని సిపి సుధీర్ బాబు తెలిపారు.మరో నిందితుడు జగదీష్ గుజ్జర్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని అతని కోసం ప్రత్యేక టీం గాలిస్తుందని సుధీర్ బాబు మీడియాకు తెలిపారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దమోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



తిరుమలాయపాలెం అక్టోబర్ 10 //మన సాక్షి గొంతుక// మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులను తిరుమలాయపాలెం టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కీసర సంకీర్తన రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి కుటుంబసభ్యులు ముఖ్యంగా ఆయన కుమారుడు సర్వోత్తమ రెడ్డిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ధైర్యం చెప్పి పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రామ్‌రెడ్డి దామోదర్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడని, ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత, సాదాసీదా జీవనశైలి అందరికీ ఆదర్శమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దామోదర్ రెడ్డి చేసిన సేవలు మర్చిపోలేనివని నాయకులు తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం పార్టీకి, జిల్లా ప్రజలకు తీరనిలోటు వారు అభివర్ణించారు. ఆయన కలలు కన్న తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు టిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని కీసర సంకీర్తన రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వోత్తమ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ నాయకుడు పుల్లూరి సతీష్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:మండల విద్యాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 32 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సత్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ పాండురంగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నారు. వారి కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు తమ పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత పెంపొందించడానికి కృషి చేయాలి, ఈ అవార్డు వారిలో మరింత బాధ్యతను పెంచి విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు మెమొంటోలు అందజేశారు

## ఎస్సైని కలిసిన అపోలో ట్యూబ్స్ కంపెనీ కార్మికులు




మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 10 చేగుంట మండలం వడియారం గ్రామంలో గల అపోలో ట్యూబ్స్ కంపెనీ కార్మికులు నాలుగవ రోజు సమ్మెలో భాగంగా స్థానిక చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి ని కలిసి అపోలో కంపెనీ మేనేజ్మెంట్ కంపెనీలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులను వేరే రాష్ట్రాలకు పంపిస్తున్నారు కంపెనీలో సరైన వసతులు లేవు తినడానికి క్యాంటీన్ లేదు. మేము తీసుకువెళ్లిన టిఫిన్ తిందామంటే నాలుగు టేబుల్ వేసి ఉంచారు అవి కూడా మూత్ర విసర్జన పక్కన ఉంటాయి. అని ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డికి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కె నర్సింలు, రాజ్ కుమార్, శ్రీనివాస్, కుమార్, నవీన్ యాదవ్, శ్రీను, కంపెనీ కార్మికులు పాల్గొనడం జరిగినది

## ఏసీబీకి చిక్కిన ట్రాన్స్ కో అవినీతి ఇంజనీర్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 10 హైదరాబాద్ పద్మారావు నగర్ సబ్ డివిజన్ టి జి ఎస్ పి డి సి ఎల్ సబ్ ఇంజనీర్ భూమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక వ్యక్తి నుండి సింగిల్ ఫేస్ మీటర్లను త్రీఫేస్ గా మార్చేందుకు 63 కెవి ట్రాన్స్ ఫార్మర్ పనికి ఎస్టిమేట్ చేయడానికి 15 వేలు రూపాయలు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆ సదరు వ్యక్తి ఏసీబీని ఆశ్రయించి తనకు న్యాయం చేయాలని కోరారు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఆ వ్యక్తి నుండి 15 వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గతంలో కూడా ఈ ఇంజనీర్ అనేకమంది మంది నుండి లంచం తీసుకున్నట్లు గుర్తించారు. సుధాకర్ రెడ్డిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు మీడియాకు తెలిపారు.